


**రైతులకు ప్రభుత్వం ఆపన్నహస్తం**


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 15 ఏప్రిల్, 2025 | పేజీలు : 06


# అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే హక్కులు

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరు హక్కులు బాధ్యతలను పదవులను పొందగలుగుతున్నామని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం మండలములోని తమ్మడపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో జరిగే శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల జాతరలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి, ఏఐవై ఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు బుర్ర శేఖర్, ఏఐఎస్‌ఎఫ్ మండల అధ్యక్షులు ఇస్కెల మహేందర్, కార్యవర్గ సభ్యులు కొండ్రెడ్డి గిరి, చెల్లం పాండురంగారావు, జక్కల అంజయ్య గ్రామ శాఖ కార్యదర్శి జిల్లా బాలకిషన్, సహాయ కార్యదర్శి నరసింహ, మాజీ ఉప సర్పంచ్ కొట్టం మల్లేష్, మాజీ వైస్ ఎంపీపీ కొట్టం యాదయ్య. శేఖర్ పాల్గొన్నారు.



## కీర్తి శిఖరం అంబేద్కర్...ఎమ్మెల్యే బాలునాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ;** భారత రత్న డా. బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోఎస్సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా భారత దేశ ఔనత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారత రత్న డా. బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో రమాణారెడ్డి, తహశీల్దార్ సంతోష్‌కిరణ్, మునిసిపల్ కమిషనర్ సుదర్శన్, పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మాజీ మునిసిపల్ చైర్మన్ నర్సింహా, దేవేందర్, పిఏసిఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, వెంకటయ్య, సీనియర్ నాయకులు రుక్మారెడ్డి, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/దేవరకొండ;** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మాదిగ జేఏసి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో జన సందోహం నడుమ డప్పులతో, కోలాట బృందం, డిజే పాటలతో, టపాసుల మోతలతో ర్యాలీ ప్రధాన రహదారి మార్కెట్ యార్డు నుండి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




## 1109 దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాపక్షం /నిడమనూరు:** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి సోమవారం ఒక్క రోజే 447 దరఖాస్తులు రాగా ఈ పథకానికి ఇప్పటివరకు మొత్తం 1109 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో రమేష్ తెలిపారు.




## మే3న చలో నల్లగొండ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** మే 3న నల్లగొండలో జరిగే ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్రస్థాయి కార్యకర్తల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి డాక్టర్ అన్సారి పిలుపునిచ్చారు. సోమవారం పట్ట ణ కేంద్రంలోని స్థానిక హాజ్ భవనంలో చలో నల్లగొండ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్సారీ మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్రస్థాయి కార్యకర్తల సమావేశాన్ని మొట్టమొదటిసారిగా నల్లగొండలో నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశంలో కార్యకర్తలకు రెండు రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అమ్ ఆద్మీ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యార యర శ్రీను, నాయకులు కుతుబుద్దీన్, అద్దంకి రవీందర్, రాజమల్లయ్య,అశోక్, ఉష ప్ తదితరులు పాల్గొన్నారు.

## సమయాన్ని చక్కగా వినియోగించుకుంటేనే భవిష్యత్

### తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం

**ప్రజా పక్షం/ సంస్థాన్ నారాయణపురం :** సర్వేల్ గురుకుల పాఠశాలలో 1983/84 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థి ప్రస్తుత తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ విధులు నిర్వహిస్తున్న బుర్రా వెంకటేశం, పబ్లిక్ కమిషన్ సర్వీస్ సభ్యులు అమీరుల్లఖాన్, పాల్వాయి రజనీ, రామ్మోహన్ రావు పాఠశాలను సందర్శించారు. తాను విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలంత కలియ తిరిగి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులతో మాట్లాడుతూ అందరూ సమయాన్ని చక్కగా వినియోగించుకుని మంచి స్థాయిలో ఉండాలని తెలంగాణకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఇందులో బుర్రా వెంకటేశం రచించిన 'అమ్మ చేసిన బొమ్మ' అనే పాటపై నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి రమణకుమార్, డిప్యూటీ సెక్రటరీ ప్రసాద్, పాఠశాల , కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్ ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.





## రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/అనంతగిరి:** రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం అనంతగిరి మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యం కల్లాలను పంట పొలాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వడగండ్ల వాన రావడంతో వరి ధాన్యం తడిసి రైతులు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఆరుగాలం పండిచి చేతికి వచ్చే దశలో వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసిపోవడంతో రైతులు ఆరిగోస పడుతున్నారు. రైతుల వరి పొలాల వద్ద ఏర్పాటు చేసిన ధాన్యంను ఐకెపి నిర్వాహకులు అక్కడకు వచ్చి ధాన్యం కొనుగోలు చేయాలని పలువురు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కలకొండ బిక్షం, గోపతి గోపయ్య, గరిడేపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తయ్య మృతి బాధాకరం



**ప్రజాపక్షం/మోతె:** బిఆర్ఎస్ నాయకులు చాట్ల మధు తండ్రి ముత్తయ్య మృతి బాధాకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని రాయిపహాడ్ ఆయన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి పరామర్శించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్తయ్య నికాసైన బిఆర్ఎస్ కార్యకర్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, నాయకులు వెంకటేశ్వర్ రావు, ఇంమ్రాన్, మధు, కోటేష్, రాంరెడ్డి, సురేందర్ రెడ్డి, లింగయ్య పాల్గొన్నారు.

## ఉత్తమ కరాటే మాస్టర్‌గా శ్రీనివాస్

**ప్రజాపక్షం /నిడమనూరు:** ఈనెల 13న హైదరాబాద్ లోని కూకట్ పల్లి లో జరిగిన 6వ జాతీయ స్థాయి కరాటే పోటిల్లో నిడమనూరు మండల కేంద్రానికి చెందిన కరాటే మాస్టర్ పోతుగంటి శ్రీనివాస్ ను జాతీయస్థాయి ఉత్తమ కరాటే మాస్టర్ గా ఎంపిక చేసి అవార్డు అందజేశారు. గత ఇరవై ఏండ్లుగా అనేక స్థాయి లో వివిధ ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాల ల్లో చదివే అనేకమంది విద్యార్థులకు కరాటే శిక్షణ అందించి వారిని జాతీయ స్థాయి లెవల్లో గోల్డ్ సిల్వర్ బ్రౌంజ్ మెడల్స్ సాధించడం పట్ల ఆయన చేసిన కృషికి ఈ అవార్డు అందించినట్లు సోమవారం ఆయన తెలిపారు. తనకు ఉత్తమ కరాటే మాస్టర్ అవార్డు రావడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ టెక్నికల్ డైరెక్టర్ కంతే సత్యనారాయణ, బూడిద సైదు లు చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు తెలిపారు.



# తడిసిన వరి ధాన్యం, పైకప్పులేచిన రేకులు



**ప్రజాపక్షం/మునగాల:** ఆదివారం సాయంత్రం వీచిన ఈదురుగాలులకు, వర్షానికి ఇంటిపైకప్పుతో పాటు ఐకెపి కేంద్రంలోని ధాన్యంకు కప్పిన పట్టాలు లేచిపోవడంతో ఒక్కసారిగా వర్షానికి ధాన్యం మొత్తం తడిసిముద్దయింది. మండల పరిదిలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన భూక్య బాలాజీ ఇంటి పైకప్పు రేకులు ఆదివారం సాయంత్రం వీచిన ఈదురుగాలులకు పైకి ఎగిరిపడ్డాయి. దీంతో సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు బాలాజీ పేర్కొన్నారు. కాగా ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని వేడుకుంటున్నారు. అదే విధంగా మండలంలో అన్ని గ్రామాల్లో వరిపొలాలు పూర్తి దశలో చేరుకున్న తరుణంలో వర్షం ఒక్కసారిగా రావడంతో ధాన్యం పూర్తిగా తడిసినట్లు రైతులు వాపోయారు. దీంతో కొంతమంది రైతులు మాట్లాడుతూ చేతికి వచ్చే దశలో వరి ధాన్యం పూర్తిగా తడిసిపోవడంతో ఏమీ చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతన్నలు ఉన్నారని, ప్రభుత్వం స్పందించి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ నాయకులు షేక్ రంజాన్ డిమాండ్ చేస్తున్నారు.

# రాజ్యాంగ పూర్తిస్థాయి అమలుకు పోరాటం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం పూర్తి స్థాయిలో నేటికి పాలకులు అమలు కాలేదని దీనికై పోరాటాలు తీవ్రతరం చేయాల్సిన సమయం ఆసన్నమైందని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్ అన్నారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో వాక్ ఫర్ కాన్స్టిట్యూషన్ పాదయాత్రను నిర్వహించారు. ఖమ్మం క్రాస్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో అధ్యాయనాలతో ప్రజాస్వామి, సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం కోసం రూపొందించిన భారత రాజ్యాంగాన్ని నాటి నుండి నేటి పాలకుల వరకు పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదన్నారు. భారత రాజ్యాంగ పిటిక కరపత్రాలను ముద్రించి పట్టణంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు తండు నాగరాజు గౌడ్, పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ గౌడ్, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు కుంచం చంద్రకాంత్, ఉపాధ్యక్షులు వీరేష్ నాయక్, యువజన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగు నాయక్ పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** మండల కేంద్రంలో శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ చిన్న వయసులోనే రాజ్యాధికారాన్ని చేపట్టారని,హిందూమత సంరక్షణ కోసం,ప్రజల రక్షణ కోసం, ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడడం కోసం పోరాటం చేశారని ఆయన అన్నారు.ఈనాటి యువత శివాజీ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. సమావేశానికి ముందు శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.శివాజీ యువజన మండలి మండలి అధ్యక్షులు కోరె మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు జిల్లాల శేఖర్ రెడ్డి,డైరెక్టర్ నోముల వెంకన్న,అఖిలపక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి,తుమ్మల నర్సిరెడ్డి,బీసు చందర్ గౌడ్, రచ్చ గోవర్ధన్,కె.నరేందర్ గుప్తా,జి కాశీనాథ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే బలహీన వర్గాల అభివృద్ధి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉంద్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ వూర రాంమూర్తి యాదవ్ అన్నారు. తెలంగాణ శాసన సభలో ఎస్‌సి వర్గీకరణ బిల్లు ఆమోదించడంతో పాటు బిసిలకు స్థానిక సంస్థలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయడాన్ని హర్షిస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సాగుతుందన్నారు. ఆయన జయంతి సందర్భంగా రెండు బిల్లులకు ప్రభుత్వం ఆమోదం తెలపడం కాంగ్రెస్ చరిత్రలో నిలుస్తుందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ధరావత్ వెంకన్న నాయక్, నాయకులు వల్దాస్ దేవేందర్, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ధర్మా నాయక్, రాజు నాయక్ పాల్గొన్నారు.





## ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**ప్రజాపక్షం /బీబీనగర్:** కొండమడుగు జైనపల్లి మగ్గంపల్లి చిన్న రావులపల్లి గుర్రాల దండి గ్రామాలలో వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో బాబాసాహెబ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయా గ్రామాల్లో జన్మదిన కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు మండల కేంద్రంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చట్టబద్ధత కల్పించి అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి తగ్గిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఐసీసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి పంజాల రామాంజనేయులు గౌడ్ ఫోటోల శ్యామ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురగంటి సత్తిరెడ్డి గూడూరు బాజీ సర్పంచులు గడ్డం బాల్రెడ్డి పెరుమాళ్ళ చంద్రకళ, అమరేందర్, మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకష్ గౌడ్ పంజాల పెంటయ్య గౌడ్ పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకుండా అడ్డుకోవడం సరికాదు



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకుండా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి కె జానారెడ్డి అడ్డుకొవడం సరైంది కాదని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దొనకొండ రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి జానారెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకుండా కుట్రలు పెన్నితే చరిత్ర హీనుడు అవుతారని అన్నారు. వయస్సుపైబడిన ఆయన మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యునతి కోసం పాటుపడుతున్నారని అలాంటి నిక్కాసైన నాయకులపై కుట్రలు పన్నడం సరికాదన్నారు. ఈ సమావేశంలో నాయకులు చెర్వీరాల రాములు, వగలగాని దశరథ, కాసర్ల రాములు, నకిరేకంటి అయోధ్య, సతీష్, క్రాంతి పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో పూజలు

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** పట్టణంలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో విశూఖని మహోత్సవం నిర్వహించడం జరిగింది శబరిమలైలో కేరళ ఉగాది సంప్రదాయాల ప్రకారం అక్కడ స్వామివారి ముందు అన్ని రకాల ధాన్యాలు కూరగాయలు నగలు ఏర్పాటు చేసి ఒక పెద్ద అద్దం ముందు నుంచి స్వామివారి దర్శనం చేసుకుంటారు. తర్వాత స్వామివారికి అష్టాభిషేకాలు అష్టోత్తర పూజలు మంత్రపుష్పం పూజలు చేయడం జరిగింది విచ్చేసిన దాదాపు 1000 మంది భక్తులకు అన్నదానం తీర్థ ప్రసాద వినియోగం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కొలనుపాక రవికుమార్, ఆలయ ప్రధాన గురు స్వామి నోముల శ్యామ్ ఉప గురుస్వామి కలిసిన శుభ కోశాధికారి బూరుగుపాల మల్లయ్య కార్యవర్గ సభ్యులు బండారు వెంకటేశ్వర్లు మేడమ్ విశ్వ ప్రసాదు పాల్గొన్నారు.



# అంబేద్కర్ కృషితోనే ప్రజలందరికీ రాజ్యాధికారం



**ప్రజాపక్షం/కోదాడ:** దేశ ప్రజలందరికి రాజ్యాధికార హక్కు కల్పించిన దేవుడు డాక్టర్ అంబేద్కర్ అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా దళిత సంఘాల ఐక్యవేదిక కోదాడ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఆమె పాల్గొని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అంతకు ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చింతబాబు మాదిగ, మార్కెట కమిటి చైర్మన్ ఏపూరి తిరపమ్మ సుధీర్, జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు, ఏపూరి రాజు, కంభంపాటి శ్రీనివాసరావు, పార సీతయ్య, ముత్యాలు, చీమ శ్రీను, కుడుముల లక్ష్మి నారాయణ, బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసనాయుడు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ 134వ జన్మదిన వేడుకలు సోమవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి దేవరకొండ ఎంఎల్ఏ బాలునాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు ఎదుల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఈవో నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, ముక్కమల్ల వెంకటయ్యగౌడ్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు వేమన్‌రెడ్డి, కైసర్‌ఖాన్, మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, చిన మారయ్య, మంగ్యానాయక్, రవినాయక్, గడ్డం శ్రీరాములు, పెద్దిశెట్టి సుధాకర్‌పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మున్సిపల్ పట్టణంలో కాంగ్రేస్‌పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్ , బిజెపి పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ పార్టీ నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం బిజెపి మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు పార్టీ నాయకులతో కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో





కాంగ్రేస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాతవెంకటేశ్ యాదవ్ , కలిమికొండ జనార్ధన్ , నల్లగంటి మల్లేశం, భూతరాజు ఆంజనేయులు , ఎండి సుజాఉద్దీన్, ఇరిగి వెంకటేశం, బిజెపి నాయకులు కోమటి వీరేశం , నకిరెకంటి లింగస్వామి పాల్గొన్నారు.


భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని చండూరు ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బండారు యాదగిరి, కార్యాలయ సూపరిండెంట్ నర్సింహ్మా, ఏపిఓ శ్రీనివాసులు , రాజారాం , తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునగాల:** భారత రాజ్యాంగ నిర్మాణ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని



ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య, బరాఖత్‌గూడెం గ్రామశాఖ అధ్యక్షులు గుడిపాటిపెద్ద కనకయ్యలు కోరారు. సోమవారం అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా ఆంబేద్కర్ విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్వేత, నాయకులు ఓరుగంటి రవి, కాలే సామ్యేలు, ఏనుగుల నాగేశ్వరరావు, అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, జిల్లేపల్లి సైదులు, సిఎం, గోదాటి వెంకటయ్య, సిరికొండ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.





**సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో:** సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ జానపాటి నాగయ్య, జూనియర్ అసిస్టెంట్ బాషుమీయా, ఎండి గౌసుద్దీన్, అజిముద్దీన్, యాదగిరి పాల్గొన్నారు.

**జిల్లా పోలీస్ కార్యాలయంలో:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పి కె నర్సింహ, అదనపు ఎస్పిలు నాగేశ్వర్ రావు, జనార్ధన్ రెడ్డితో కలిసి





ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి నర్సింహచారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం రావు, ఆర్ఐ నర్సింహ, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ హరిబాబు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** డా.బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములునాయక్,సూపరిండెట్ లోకేశ్వర్ రెడ్డి,ఏపిఎం పకీరయ్య,వివిధ గ్రామాల కార్యదర్శిలు,ఐకెపి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** పీడిత వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన రాజ్యాంగ నిర్మాత,భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతినీ మండల కేంద్రంలో ఘనంగా నిర్వింపిహిచారు. ఈ కార్యక్రమం లోఎమ్మార్పియస్,ఓసీ ఎస్సీ, ఎస్టీ, బీసి,మైనార్టీ సంఘాల నాయకులు ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ, మండల ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ,బోడ స్వామి మాల,గట్టు రాములు మాదిగ,రంగా స్వామి గౌడ్, గట్టు శంకర్ మాదిగ,యం డీ శానూర్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లిః** డా.బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పునస్కారించుకుని మండలంలో భారీగా జయంతి వేడుకలను అధికారికంగాను, నేతలు, సంఘసేవకులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని లింగోటం గ్రామంలో గ్రామసెక్రెటరీ, చెర్వుగట్టు దేవస్థానం మాజి డైరెక్టర్ గడ్డం పశుపతి లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజి సర్పంచ్ నూకల శంకర్, సిపిఐ నాయకులు పెద్ధులు , మేడబోయిన ఐలయ్య, పల్లగొర్ల లింగయ్య , తండు సైదులు తదితరులు పాల్గోన్నారు.

**ప్రజాపక్షం/నూతనకల్:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి సునీత ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి నిర్వహణ కమిటీ సభ్యులు నకిరేకంటి వెంకన్న, దేవకుమార్, మధుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బొల్క కొమరయ్య, బిజెపి నాయకులు మద్ది సంజీవరెడ్డి, ఎంఆర్‌పిఎస్ నాయకులు బాలయ్య, పరశురాములు, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు లక్ష్మి కాంత్‌లు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతిని సోమవారం ఆయా సంఘాల నాయకులు



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే దళిత, బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయని, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అంటరానితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాట కోసం, సామాజిక న్యాయం కోసం తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన మాట్లాడారు.




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఒక కులానికో, ఒక జాతికో చెందిన వారు కాదని భారత జాతి సంపద, దేశం గర్వించే గొప్ప నేత అని సీపీఐ మిర్యాలగూడ మండల కార్యదర్శి ఎండి.సయీద్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వల పట్ల వెంకన్న అన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం పార్టీ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దామరచర్ల, వేములపల్లి మండల కార్యదర్శి ధీరావత్ లింగానాయక్, జిల్లా యాదగిరి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, ఎర్రబోతు పద్మ, రహీం పాల్గొన్నారు.



**ప్రజా పక్షం/ నిడమనూరు:** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్134వ జయంతి వేడుకలను నిడమనూరు మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలోను వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ఘన ఘన నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, ఏఎస్ఐ కోడి రెక్క జోజి, ఎమ్మార్పీఎస్ నాయకులు బొజ్జ చిన్న, వింజమూరు ప్రభాకర్, ఆదిమాన ఎల్లయ్య, గన్నపాక లక్ష్మయ్య, చిత్రం మల్లయ్య, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, చిన్నపల రమేష్, బొజ్జ పుల్లయ్య, కొమండ్ల గురువయ్య, కందుకూరి కోటేష్, బొజ్జ నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు




**ప్రజాపక్షం/వేములపల్లి:** భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాలను వేములపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు పూటల అనిల్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ యూత్ అధ్యక్షుడ పుట్టల అనిల్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు ఏఈఓ నితిన్ నాయక్, బిఎస్పి మిర్యాలగూడ నియోజకవర్గం ఇన్చార్జి పుట్టల దినేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుట్టల కురుపయ్య పాల్గొన్నారు



**ప్రజాపక్షం/ వలిగొండ:** భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మండల శాఖ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగం ఫలితంగానే దేశంలో గాని వివిధ రాష్ట్రాల్లో అనగారిన వర్గాల వారు రాజ్యాధికారాన్ని చేపట్టడం జరుగుతుందని, అందుకు అనుగుణంగా భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ యొక్క పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బందారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, దయ్యాల వెంకశం, ఫోలు నాగయ్య , గంగాధర్ దయాకర్,ఎదురుగట్ల వెంకశం, మందుల నాగరాజు, బుంగమట్ల మహేష్, మాటూరీ పెద్ద కిట్టు, ఎర్రబోలు జంగయ్య, కీర్తి వెంకశం, కట్ట బిక్షం తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం /వలిగొండ:** వలిగొండ మండల కేంద్రంలో వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్సై యుగేందర్ గౌడ్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షుడు బాలగోని హనుమంత్ గౌడ్, వర్కింగ్ జర్నలిస్ట్ సభ్యులు బొడిగె సుదర్శన్ గౌడ్, రవి శంకర్ గౌడ్, వీసం రాజు, దేశపాక కృష్ణ స్వామి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి ఘనంగా నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు పట్టణ కేంద్రంలోని స్థానిక డిఈఓ ఆఫీస్ ఎదురుగా ఉన్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించి పూలమాల వేయడం జరిగింది. ఎంఎస్పి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న మాదిగ మాట్లాడుతూ నేటి యువత అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు మాదిగ, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కురుపాటి కమలమ్మ, గట్టు మల్లన్న మాదిగ, భూపపాక చంద్రశేఖర్, శ్రీనివాసు,బొజ్జ దేవయ్య మాదిగ, ఇద్దయ్య, కోటేశ్వరి, బిపంగి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



**ప్రజా పక్షం /నందికొండ:** నందికొండ మున్సిపాలిటీ పరిధిలో 134 వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు సోమవారం మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట దళిత నాయకులు హిల్ కాలనీ బస్టాండులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నందికొండ మునిసిపల్ మాల మహానాడు ప్రెసిడెంటు పయర్ల బాబు రావు, వర్కింగ్ ప్రసిడెంట్ గుంటి కోటేశ్వరరావు,బత్తుల ప్రకాష్, మర్రి నరేందర్, కాంట్రాక్టర్ పయర్ల లక్ష్మయ్య, హైకోర్టు అడ్వకేట్లు, ధర్మపురి అభిరామ్, పద్మారావు, రవి కిషోర్, ఎమ్మార్పీఎస్ నాయకులు మంద సంజీవయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** తుర్కపల్లి మండలంలోని తీర్మాల పురం గ్రామంతో పాటు మండల కేంద్రం,మండలంలోని ఆయాగ్రామాల్లో సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి,చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఆలేరు మార్కెట్ కమిటి చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, సీపీఐ మండల కార్యదర్శి సిలువేరు దుర్గయ్య, సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్,ఎమ్మార్పీఎస్ నాయకులు, కోట భిక్షపతి, ఎంపిడిఓ కార్యాలయం,ఎమ్మార్వో కార్యాలయం, ఆయా పార్టీల నాయకులు మడిగె వెంకటస్వామి, కోట విజయ్, కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్,ఆకుల రమేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం /సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. అంబేద్కర్ సంఘం నాయకులు కట్ట గాలిబ్, మల్లేష్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ మండల సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య, కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, బీసీ సంఘం నాయకులు వీరమల్ల కార్తీక్, నేతాజీ యువజన సమాఖ్య నాయకులు మొగుదాలప్రదీప్, యువజన సంఘాల నాయకులు గుండమల్ల సతీష్, మాజీ సర్పంచులు ఏర్పుల అంజమ్మ పాల్గొన్నారు.




**ప్రజాపక్షం /వలిగొండ :** వలిగొండ మండలం అరూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి గ్రామ ప్రజలకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ మునుగోడు :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సోమవారం మునుగోడు మండలంలో వివిధ గ్రామాలలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో స్థానిక మునుగోడు సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్‌పార్టీ,భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ),బిఆర్ఎస్,ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, వివిధ విద్యార్థి,కుల సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



**ప్రజాపక్షం/ నాంపల్లి:** భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలో, యువజన సంఘాలు, చౌరస్తాలలో జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు రఘుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, పానుగంటి వెంకటయ్య, జనంపాట జగన్, గుండెబోయిన శివయ్య, పోతగొని మరయ్య, బుడిపాక కిరణ్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం / తిరుమలగిరి సాగర్:** మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలకు మాజీ సర్పంచ్ శ్యాగం శ్రావణ్ కుమార్ రెడ్డి, సామాజిక సేవ నాయకులు పగడాల సైదులు యాదవ్, మత్స్య శాఖ సొసైటీ చైర్మన్ పిట్టల కృష్ణ లు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఈరిగి రామయ్య , మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు నాయక్, మాజీ సర్పంచ్ ఆంగోత్ కొట్యా నాయక్ ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** బడుగు బలహీన వర్గాల కోసం అభివృద్ధి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని పోరాటాలు నిర్వహించారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు బక్కతల వెంకన్న యాదవ్ అధికార ప్రతినిధి పుట్టా వెంకన్న గౌడ్ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు సొల్లేటి లక్ష్మీనాచారి నాగరాజుగౌడ్ సింగం రమేష్ యాదవ్ హరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై కృషి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తడక వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ బహుజన ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, మాజీ కౌన్సిలర్ పెద్దల చక్రపాణి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లావకుమార్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం /వలిగొండ:** సమాజంలో కులవ్యవక్షత అసమానతలు, అంటరానితనం,దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన సామాజిక విప్లవకారుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయ మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని ఎస్సై యుగంధర్ గౌడ్,డాక్టర్ జ్యోతి,సిపిఎం మండల కార్యదర్శి, సిర్పంగి స్వామి,సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాపోలు పవన్ కుమార్, శీలం స్వామి, దుబ్బ రామచందర్ పాల్గొన్నారు.








**ప్రజాపక్షం/ జోగులాంబ గద్వాల ప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్॥ బీఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు జోగులాంబ గద్వాల జిల్లాలో రాజకీయ, ప్రజా, కుల సంఘాల నాయకులు, అధికారులు, ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాజీ జెడ్పీ చైర్మన్ సరిత బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు బాసు సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, సీపీఎం, ఎంఐఎం పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** యువతి యువకులు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజేయుడు అన్నారు.

**ప్రజాపక్షం/ఎర్రవల్లి:** బిజెపి మండలం అధ్యక్షులు ఎల్.జగదీష్ రెడ్డి బిజెపి మండలం శాఖ అధ్వర్యంలో యాక్త పూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

# వైభవంగా పూర్ణగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి కల్యాణం

## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/ భువనగిరిరూరల్ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నమాత్ పల్లి గ్రామంలో గల పూర్ణగిరి శ్రీ సుదర్శన లక్ష్మి నరసింహ స్వామి వారి వార్షిక బ్రమోత్సవాల్లో భాగంగా నేడే స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్బంగా ఉదయం స్వామి వారి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ. గిరి ప్రదక్షిణ తరువాత స్వామివారి మూలవిరాట్ కు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులచే సుదర్శన లక్ష్మి నరసింహ హోమం నిర్వహించారు.10 గంటలకు మేళతాళాలతో పూర్ణగిరి శ్రీ సుదర్శన లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణం ప్రారంభై వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండుగగా కొనసాగింది. కళ్యాణ మహోత్సవంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్ని కళ్యాణాన్ని తిలకించి అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 9 సంవత్సరాల నుండి స్వామి వారి కళ్యాణం నిర్వహించబడుతుందని, అందులో ఈ రోజు స్వామి వారి కల్యాణంలో నేను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను. దాతల సహకారంలో కళ్యాణం గొప్పగా నిర్వహించారని అభినందించారు. ఆలయ చైర్మన్ రావి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవంలో దాదాపు 5 వేల మంది భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. బ్రమోత్సవాల్లో ఆలయ భద్రతకు ,ట్రాఫిక్ అంతరాయం కల్గకుండా చుసిన భువనగిరి పోలీస్ సిబ్బందికి వారు ఈ సందర్బంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ ప్రధాన దాత మొసలి ఉదయ్ కుమార్ రెడ్డి దంపతులు,కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ కుమార్ గౌడ్, పీసీసీ మెంబెర్ తంగెళ్లపల్లి రవి కుమార్, సోలిపురం శ్రీకాంత్ రెడ్డి, నమాత్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్, నందనం మాజీ ఎంపీటీసీ మట్ట పారిజాత శంకరబాబు గౌడ్ నర్సింహా, జంగయ్య యాదవ్ పాల్గొన్నారు.

# రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా

## సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్

**ప్రజాపక్షం/ యాదాద్రిః** యాదాద్రి భువనగిరి జిల్లా శారాజిపేట గ్రామ కల్లుగీత కార్మికుడు ఈనెల 11 న తాడిచెట్టు ఎక్కి కళ్ళు తీసుకొని కిందికి వస్తున్న సమయంలో కాలుజారి చెట్టు పైనుండి పడి మృతి చెందాడు. గతంలో పనిచేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కల్లుగీత కార్మికుల సమస్యలు పరిశీలన చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని చెట్టు పైనుండి పడి వికలాంగులుగా మారటం మృతి చెందడం ప్రభుత్వాల నుండి రావలసిన ఎక్స్గ్రేషియా జాప్యం చేస్తున్నారని అన్నారు. ఆంజనేయులు కుటుంబం నిరుపేద గీత కార్మికుడు కుమార్తె కుమారులు భార్య వారి అమ్మ ఆంజనేయులుపై ఆధారపడ్డారని అన్నారు. శారాధిపేట గ్రామానికి సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకష్ సిపిఐ గ్రామ కార్యదర్శి దూడల లింగం దూడల బిక్షపతి వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబంతో మాట్లాడి ప్రభుత్వము నుండి రావలసిన ఆర్థిక సహాయం వెంటనే ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.



# అంబేద్కర్ అడుగు జాడల్లో నడుద్దాం

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి వేడుకల్ని మండలంలోని తాజ్పూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ర్యాకల శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహం కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పండ్లు పంపిణీ చేసి భారత రాజ్యాంగ నిర్మాత,అంబేద్కర్ గొప్పతన్నని వివరిస్తూ వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని భారత దేశ ప్రతి పౌరుడు వారి అడుగుజాడల్లో నడవాలి చెప్పారు, కార్యక్రమంలో భువనగిరి ఎంపీడీఓ శ్రీనివాస్ పంచాయితీ సెక్రటరీ వెంకటెష్, మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్ తదితరులు పాల్గొన్నారు..

**ప్రజాపక్షం/యాదాద్రిః** ఆలేరులో వేణు కాంప్లెక్స్ ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జయంతిని జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకష్ , సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య సిపిఐ పార్టీ ఆలేరు పట్టణ కార్యదర్శి గొట్టిపాముల శ్రీనివాస రాజు ఆలేరు పట్టణ సహాయ కార్యదర్శి బొడ్డు ఆంజనేయులు వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకుడు దారా ఓదయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ భువనగిరిః** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్,ఎస్సి,ఎస్టీ బీసీ మైనారిటీ లతో నిర్వహించిన ర్యాలీ పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు,ఎండీ అమీన్ మెమన్,ఎండీ సిరాజ్, ఎండీ గయాజ్,ఎండీ ఇస్తియాక్ ఎండీ రాషెద్,ఇమ్రాన్ ఖాన్ మహిళ లు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జై భీమ్ ఆటో డ్రైవర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన జండా ఆవిష్కరణలు భువనగిరి బస్టాండ్ లో. నూతన జెండా ఆవిష్కరణ జరిగాయి. అనంతరం బస్టాండ్ లో ప్రయాణికులకు , గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకి. పండ్లు పంపిణీ చేయడం జరిగింది.మరియు ప్రముఖ పుణ్యక్షేత్రం స్వర్ణ గిరి దేవాలయం దగ్గర నూతన జండా ఆవిష్కరణ జరిగిన తర్వాత భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా. తెలంగాణరాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ. జిల్లా అధ్యక్షులు. కొమ్ము జగదీష్ బాబు. జై భీమ్ ఆటో డ్రైవర్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు. గార్ల ఆధ్వర్యంలో స్వర్ణ గిరి మాజీ అధ్యక్షులు తారాల ఉపేందర్. జై భీమ్ ఆటో డ్రైవర్ వెల్ఫేర్ సొసైటీ. లో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో.జిల్లా ఉపాధ్యక్షులు గూడ నర్సింగరావు. జై భీమ్ స్వర్ణ గిరి అధ్యక్షులు ఎస్కే నిజాం. జై భీమ్ స్వర్ణగిరి ఉపాధ్యక్షులు ఎండి మాజీద్. సహాయ కార్యదర్శులు. బక్కన ఉప్పలయ్య.తుమ్మల ఆంజనేయులు. పాశం రాజు. బోడ యాదగిరి. కుక్క దూగు నాగేష్. బొచ్చు నవీన్. గుర్రాల శ్రీనివాస్. రంగస్వామి. పరమేష్. వేముల వినేష్. బి నరసింహ. బి ఆంజనేయులు. రాజు. సుమారు వందమంది ఆటో కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు జై భీమ్ నినాదాలు విజయవంతం చేశారు.





# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

**-మాజీ మంత్రి పువ్వాడ**



అధ్యక్షులు పగడాల నాగరాజు, మండల అధ్యక్షులు వీరునాయక్, డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి, పలువురు కార్పొరేటర్లు, మాజీ సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఖమ్మం నియోజక వర్గంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పర్యటించారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జెడ్పి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. గణేశ్వరం గ్రామంలో ఓ వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన పద్మశ్రీ వనజీవి రామయ్యకు నివాళులర్పించారు. వారి స్వగృహంకు వెళ్లి ఆయన చిత్ర పటానికి అజయ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నగర

## నిమ్నవర్గాల అభ్యున్నతికి పోరాడిన మహనీయులు ధన్యులు

**-జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఏలూరి**





**ప్రజాపక్షం/ ఖమ్మం :** జీవితకాలం నిమ్న వర్గాల అభ్యున్నతికి పోరాడిన మహనీయులు ధన్యులని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు, జేఏసి కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతితో పాటు సమాజ శ్రేయస్సుకు కృషి చేశారని ఆయన తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని రాపల్లి గ్రామంలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏలూరి శ్రీనివాసరావు, ప్రముఖ అభ్యుదయ వాది, అధ్యాపకులు గోపితో కలిసి ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోదుగు రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో ఏలూరి మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధన కోసం పునరంకితం కావాలన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కొరవడుతున్న నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. విద్యే ఆర్థిక స్థితిని మార్చగలదని విద్యార్థులపై దృష్టి సారించాలన్నారు. అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ వ్యక్తులు సైతం విద్యా ప్రాధాన్యత గురించి వివరించడంతో పాటు విద్యా అభివృద్ధి, సామాజిక చైతన్యానికి కృషి చేశారని ఆయన తెలిపారు. రాపల్లి గ్రామంలో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం అందుకు తనను ఆహ్వానించడం సంతోషంగా ఉందని శ్రీనివాసరావు తెలిపారు. గ్రామ యువకులకు అన్ని విధాలుగా సలహాలు, సూచనలు ఇస్తూ అండగా నిలబడతామని ఏలూరి హామీ ఇచ్చారు. అతిథులకు రాపల్లి యువశక్తి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. మేళతాళాలతో కాలనీలో భారీ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నంద్ర గోపి, బోనకల్ ఎస్ఐ మధుబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, సిపిఐ నాయకులు తోట రామాంజనేయులు, ఏనుగు గాంధీ, కాంగ్రెస్ నాయకులు తోట చలపతిరావు, సిపిఎం నాయకులు గంగదేవుల నర్సింహారావు, నల్లమల నాగేశ్వరరావు, దేవాలయ కమిటీ చైర్మన్ మందడపు చంద్రశేఖర్‌రావు, గ్రామానికి చెందిన మందడపు స్టాలిన్, మోదుగు పుల్లారావు, మాజీ సర్పంచ్ మోదుగు వెంకటేశ్వర్లు, యువశక్తి యూత్ బాధ్యులు మోదుగు తిరపతిరావు, శివకృష్ణ, బి. అత్యరావు, మోదుగు మోహన్‌రావు, చిన్ని కృష్ణ, మోదుగు శ్రీకృష్ణ, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధి ప్రదాత అంబేద్కర్



**ప్రజాపక్షం/ఖమ్మం :** భారతదేశ అభివృద్ధి ప్రదాత అంబేద్కర్ అని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాడిన ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సిపిఐ ఆధ్వర్యంలో కొణిజర్లలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యర్రా బాబు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న అంబేద్కర్ రాజ్యాంగ రచనతో ప్రజలందరికీ హక్కులు కల్పించారన్నారు. కుల నిర్మూలన, అణగారిన వర్గాల అభ్యున్నతి, సమానత్వం, సామాజిక న్యాయం కోసం తుది శ్వాస వరకు అంబేద్కర్ కృషి చేశారన్నారు. ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమైన భారత రాజ్యాంగానికి బిజెపి తూట్లు పొడుస్తుందనిఆయన ఆరోపించారు. లౌకికవాదం, ఆర్థిక సమానత్వం అనే అంశాలను దూరం చేసేందుకు బిజెపి యత్నిస్తుందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు పోరాడటమే ఆయనకు ఇచ్చే నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు స్వర్ణ రమేష్, బందారు పుల్లయ్య, శ్రీను, సోమయ్య, తోటపల్లి సీతారాములు, ఎండి ఖాదర్, వెంకయ్య, అడపా బాబు, కొమ్మినేని గోపాలరావు, ప్రసాద్, రాంబాబు, రమేష్, సిపిఐ (ఎంఎల్) మండల నాయకులు చింతల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలతో మంత్రి తుమ్మల ముచ్చట



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఉపాధి కూలీలతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముచ్చటించారు. సోమవారం రఘునాథపాలెం మండలంలో పర్యటించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చింతగుర్తి గ్రామం వద్ద పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముచ్చటించారు. వారితో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు, గ్రామానికి ఉపయోగపడేవిధంగా ఉపాధి పనులు చేపట్టాలన్నారు.

## రాజ్యాంగ రక్షణే అంబేద్కర్‌కు సరైన నివాళి



**ప్రజాపక్షం/ఖమ్మం :** భారతదేశ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడమే అంబేద్కర్‌కు ఇచ్చే సరైన నివాళి అని సిపిఐ జిల్లా సమితి సభ్యులు నూనె శశిధర్ తెలిపారు. భారతదేశ రాజ్యాంగాన్ని మార్చే యత్నంలో బిజెపి లౌకికవాదానికి తూట్లు పొడుస్తుందన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఖమ్మం త్రీటౌన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ విభిన్న సంస్కృతుల మతాల, ఆచరాల సమ్మేళనమే భారతదేశమని కులాలు, జాతులు, మతాలు కలిగి భిన్నత్వంలో ఏకత్వం సాధించిన దేశంలో ఒక మతానికి బిజెపి సానుకూలంగా వ్యవహరించడం మైనార్టీ, మెజార్టీ ప్రాతిపదికన నిర్ణయాలు చేయడం దురదృష్టకరమన్నారు. బిజెపి మతోన్మాద చర్యలను అడ్డుకునేందుకు కమ్యూనిస్టులు, అంబేద్కర్ వాదులు కలిసి పోరాటాలకు సిద్ధం కావాలని శశిధర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ సిపిఐ నాయకులు రవీందర్, కొప్పుల రాము, మధు, ఎల్లయ్య, అశోక్, వీరస్వామి, సురేష్, రామారావు, లారెన్స్, కోడిరెక్కల శ్రీను పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో భవన నిర్మాణ కార్మిక మహాసభలు

**ప్రజాపక్షం/ఖమ్మం :** తెలంగాణ భవన నిర్మాణ సంఘం (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర మహాసభలు ఈనెల 21, 22 తేదీల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరుగుతాయని తెలంగాణ భవన నిర్మాణ సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గాదె లక్ష్మి నారాయణ తెలిపారు. సంక్షేమ బోర్డు ద్వారా డబ్బుల బదలాయింపు జరగడం లేదని ఆయన ఆరోపించారు. సోమవారం రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ గుర్తించబడిన కార్మిక సంఘాల నుండి బోర్డును ఏర్పాటు చేసి సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గొడ్డుగొర్ల శ్రీను, మూలగుండ్ల గోపీనాథ్, నారపోగు వసంతరావు, పొదిల కొండలు, ఎస్‌కె సైదా తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులపై అసత్య ఆరోపణలు తగవు

**ప్రజాపక్షం/ఖమ్మం :** పోలీసులపై అసత్య ఆరోపణలు తగవని వైరా ఏసిపి రెహ్మాన్ తెలిపారు. పోలీసులకు సహకరించాల్సింది పోయి ఆత్మహత్యల పేరుతో బెదిరింపులకు పాల్పడితే తగిన చర్యలు తప్పవన్నారు. ఏప్రిల్ ఎనిమిదిన కొణిజర్ల మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన ఒర్సు నర్సింహారావు అనే వ్యక్తి ఓ మైనర్ బాలికను కిడ్నాప్ చేశాడని బాలిక తల్లిదండ్రులు కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అప్పటికే సెలవుపై కొణిజర్ల ఎస్ఐ ఉన్నారని సోమవారం విధులకు హాజరు కాగా బాలిక తల్లిదండ్రులు ఎస్ఐను కలిసి జటపిట రవి అనే వ్యక్తికి కిడ్నాప్‌తో సంబంధం ఉందని తన మోటార్ సైకిల్‌ను నిందితునికి ఇచ్చారని తల్లిదండ్రులు ఎస్ఐకి తెలిపారని ఏసిపి రెహ్మాన్ తెలిపారు. ఈ కేసు విచారణకు సంబంధించి జటపిట రవిని పోలీస్ స్టేషన్‌కు రావాలని ఎస్ఐ ఫోన్ ద్వారా కోరగా తనకు సంబంధం లేదంటూ ఫోన్ కట్ చేసి ఆ తర్వాత ఎస్ఐ వేధిస్తున్నాడని అసత్య ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టింగ్ పెట్టాడని ఏసిపి తెలిపారు. ఇటువంటి చర్యలు సరి కాదని పోలీస్ మనోభావాలను దెబ్బతీస్తాయన్నారు. కిడ్నాప్ కేసును పూర్తి స్థాయిలో విచారణ చేస్తామని ఆయన తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ఖమ్మం :** మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, రాజకీయ కార్యాలయాల్లో వాడ వాడల, పలు కూడలలో భీమ్ రావ్ అంబేద్కర్ 139వ జయంతిని వారి చిత్రపటాలకు విగ్రహాలకు పూలమాలలు వేసి మిఠాయిలు పంపి ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేదల పాలిట ఆశాజ్యోతి, అభాగ్యుల పాలిట భవిష్యత్ కాంతి, అసమానతలనే చీకటిని చీల్చి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగుల వేకువ తెచ్చేందుకు వచ్చిన వేగు చుక్క, కుల, మత, వర్గ, వైషమ్యాలు లేని జాతి కోసం అహర్నిశలు శ్రమించిన దార్శనికుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.

## బిఆర్‌ఎస్ సభను జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** బిఆర్‌ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈనెల 27న వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం ఖమ్మం నగరంలో వాల్ రైటింగ్‌ను అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ బిఆర్‌ఎస్ (టిఆర్‌ఎస్) ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రజతోత్సవ వేడుకలను ఈనెల 27న ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా వరంగల్‌లో నిర్వహించే సభకు ఖమ్మం నియోజక వర్గం నుంచి అధిక సంఖ్యలో బిఆర్‌ఎస్ శ్రేణులు తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు.